# ఆంధ్రప్రదేశ్లో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన

# అమలు స్థితి ఏంటి..!




**నెల్లూరు,ఫిబ్రవరి 11,(నవభూమి)::**ఆంధ్రప్రదేశ్లో కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎం - ఎంఎస్ వై) పథకం అమలు వివరాలు తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం లోక్‌సభలో ఈ మేరకు పలు అంశాలపై ఆరా తీశారు.అంచనా పెట్టుబడి,చేపల ఉత్పత్తి, ఉత్పాదకత,నాణ్యత,సాంకేతిక పరిజ్ఞానం, మార్కెటింగ్ సదుపాయాలు,మార్కెటింగ్ బలోపేతం చేయడం,మత్స్యకారుల సంక్షేమం వంటివాటిల్లో సమస్యలను అధిగమించడం, పథకం వ్యవధిపై వివరాలు కోరారు.ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ దేశంలో అగ్రస్థానంలో ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎం - ఎంఎస్ వై)ను 2020-21 నుంచి 2024-25 వరకు ఐదు సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్‌తో సహా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో అమలు చేస్తోందన్నారు. 2020-21 నుంచి ఇప్పటివరకు అన్ని రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి వచ్చిన దాదాపు రూ.20,990 కోట్ల విలువైన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.8924 కోట్లన్నారు.ఇక (పీఎం - ఎంఎస్ వై) కింద రూ.559.10 కోట్ల కేంద్ర వాటాతో మొత్తం రూ.2398.72 కోట్ల విలువైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలు ఇందులో ఉన్నాయని వివరించారు.ఇక పథకం అమలులో పలు కీలక ప్రాజెక్టులు చేపట్టినట్లు కేంద్ర మంత్రి వివరించారు. 58 ఫిషింగ్ హార్బర్‌లు/ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌లు, 634 ఐస్ ప్లాంట్లు/శీతల గిడ్డంగులు, 2 స్మార్ట్ హోల్‌సేల్ మార్కెట్‌లు, 202 రిటైల్ ఫిష్ మార్కెట్‌లు, 6694 ఫిష్ కియోస్క్‌లు, 27189 యూనిట్లు చేపల రవాణా సౌకర్యాలు, 128 వాల్యూ యాడ్ ఎంటర్‌ప్రైజ్‌ల కోసం ఎంటర్‌ప్రైజ్‌లు, ఇ-మార్కెటింగ్ సదుపాయం వంటివి కల్పించామన్నారు. వీటితో పాటు సుమారు 12,000 రీ-సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్, 4,205 బయోఫ్లోక్ యూనిట్లు, 55,118 రిజర్వాయర్ కేజ్‌లు, 5,711 రేస్‌వేలు సమకూర్చినట్లు పేర్కొన్నారు. ఇక %ూవీమీ% కింద ఆంధ్రప్రదేశ్‌లో 64 రీ-సర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్స్, 97 బయోఫ్లోక్ యూనిట్లు, 471 కేజ్‌లు, 4,715 కియోస్క్‌లు, రిటైల్ అవుట్‌లెట్లు, 9 ఫిషింగ్ హార్బర్‌లు %డ% ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు, 16 ఐస్ ప్లాంట్లు %డ% శీతల గిడ్డంగులు ఉన్నాయన్నారు.(పీఎం - ఎంఎస్ వై) పథకం.. చేపల పెంపకం, ఆక్వాకల్చర్ వృద్ధిలో కీలక పాత్ర పోషించిందన్నారు.ముఖ్యంగా 2019-20లో వార్షిక చేపల ఉత్పత్తి 141.64 లక్షల టన్నులు ఉండగా 2022-23 నాటికి 175.45 లక్షల టన్నులకు పెరిగిందన్నారు. ఎగుమతుల విలువ రూ.46,662 కోట్ల నుంచి 2023-24 నాటికి రూ.60,524 కోట్లకు పెరిగిందన్నారు. ఇక తలసరి చేపల వినియోగం 5-6 కిలోల నుంచి 12-13 కిలోలకు పెరిగిందని పేర్కొన్నారు. ఆక్వాకల్చర్ ఉత్పాదకతను హెక్టారుకు 3 టన్నుల నుంచి నుండి 4.7 టన్నులకు చేరిందన్నారు.చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రగామిగా ఉందని, రాష్ట్రంలో చేపల ఉత్పత్తి 2019-20లో 41.74 లక్షల టన్నులు కాగా.. 2023-24 నాటికి 51.58 లక్షల టన్నులకు పెరిగిందని వివరించారు. (పీఎం - ఎంఎస్ వై)కాల వ్యవధి మార్చి 31, 2025తో ముగుస్తున్నందున, కేంద్ర క్యాబినెట్ ఆమోదం మేరకు, 2025-26 ఆర్థిక సంవత్సరం వరకు పథకాన్ని పొడిగించామన్నారు.

# 12న రాష్ట్ర వ్యాప్త మన్యం

# బంద్‌కు పూర్తి మద్దతు






నవభూమి

జిల్లా అనుబంధం

12 ఫిబ్రవరి,2025 బుధవారం | పేజీలు:8

www.epaper.navabhoomi.in


## రాయదుర్గం టెక్స్టైల్ పార్కులో ఇంకా ప్రారంభం కానీ

# 47 యూనిట్లను రద్దు చేయండి

- వాటి స్థానంలో కొత్త నోటిఫికేషన్ జారీకి చర్యలు తీసుకోండి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం-నవభూమి** రాయదుర్గం టెక్స్టైల్ పార్కులో ఇంకా ప్రారంభం కాని 47 యూనిట్లను రద్దు చేస్తూ,వాటి స్థానంలో కొత్త నోటిఫికేషన్ జారీకి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. అధికారులను ఆదేశించారు.మంగళ వారం మధ్యాహ్నం రాయదుర్గం టెక్స్టైల్ పార్క్ కు సంబంధించి జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని స్థానిక కలెక్టర్ బంగ్లాలోని కలెక్టర్ ఛాంబర్ నుండి జూమ్ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ నిర్వహించగా, స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి చేనేత,జౌళిశాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరెడ్డి,కళ్యాణ దుర్గం ఆర్డీవో వసంత బాబు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సుహానా సోనీ, కమిటీ మెంబర్లు ప్రసాద్, ఇబ్రహీం, రాయదుర్గం తహశిల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.రాయదుర్గం టెక్స్టైల్ పార్క్ యొక్క వివరములను మరియు ప్రస్తుత స్థితిగతులను మరియు తీర్మానముకై ఉంచిన అంశములను జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాయదుర్గం టెక్స్టైల్ పార్కులో ఇంకా ప్రారంభం కానీ 47 యూనిట్లను రద్దు చేస్తూవాటి స్థానంలో కొత్త నోటిఫికేషన్ జారీకి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు. రాయదుర్గం టెక్స్టైల్ పార్కులో వీధి దీపాలు వెలిగేలా సంబంధిత పంచాయతీ అధికారులకు ఆదేశాలిచ్చి మరమ్మత్తులు చేయించాలని కళ్యాణదుర్గం ఆర్డీవోను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆమోదం కొరకు ప్రవేశపెట్టిన తీర్మానాలు:రాయదుర్గం టెక్స్టైల్ పార్క్ నందు ఇదివరకే (47) మంది యూనిట్ హోల్డర్లకు ప్లాట్లను కేటాయించబడి నేటికిని యూనిట్లను ప్రారంబించలేనటువంటి వారి ప్లాట్లను నిబంధనలకు లోబడి కాన్సెల్ చేయుటకు జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి, అనంతపురము వారు తీర్మానం ప్రవేశ పెట్టగా ఇందు విషయమై ఏదైనా కంపెనీ అక్కడ కొనుగోలు చేయుటకు మరియు యూనిట్ ఏర్పాటు చేయుటకు ఆసక్తిగా ముందుకు వచ్చే అవకాశం ఉన్నదా అని విచారించి, ఏ పి సీ వారిని సంప్రదించి నిబంధనలకు లోబడి సదరు ప్లాట్ల కేటాయింపును రద్దు చేయుటకు జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్/చైర్మెన్ అనంతపురము వారు ఆమోదించారు.రద్దు చేసిన ప్లాట్లను ఆసక్తి గల ఔత్సాహిక పారిశ్రామికులకు కేటాయించుట కొరకు మరియు ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణముగా ప్లాట్ల ధరను నిర్ణయించుట కొరకు, నోటిఫై చేసి కొత్త అప్లికేషన్ తీసుకొనవలసిందిగా సూచించారు.



# పూళ్లలోని అన్నపూర్ణేశ్వరమ్మ దేవి ఆలయంలో భక్తుల పూజలు





**దెందులూరు ఫిబ్రవరి 11 నవభూమి** ఉంగుటూరు మండలం పూళ్ల గ్రామంలో ఉన్న శ్రీ అన్నపూర్ణాదేవి అమ్మ వారి ఆలయంలో ఆలయ ధర్మకర్త దీపక్ స్వామి ఆధ్వర్యంలో భక్తులు పెద్ద ఎత్తున అన్నపూర్ణేశ్వరమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పలువురు అమ్మవారిని దర్శించుకుని పాత స్నేహితులతో ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త దీపక్ స్వామి ప్రతి ఒక్కరు మంచి ఆధ్యాత్మిక తో జీవనం కొనసాగించాలని అన్నారు ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు

# దేశంలో ఎక్కడున్నా ఉత్సవాలకు వచ్చి అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుంటా

## ఇంటిలిజెన్స్ డిఎస్పి మేక సుధాకర్

**దెందులూరు ఫిబ్రవరి 11 నవభూమి** దేశంలో ఏ రాష్ట్రంలో ఉద్యోగం చేసినప్పటికీ దెందులూరు మండలం గాలాయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ని ఉత్సవాలకు వచ్చి తప్పనిసరిగా దర్శించుకుంటానని ఇంటిలిజెన్స్ డిఎస్పి మేకా సుధాకర్ అన్నారు. మంగళవారం దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామంలోని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి నుంచి ఇంటెలిజెన్స్ డిఎస్పి మేక సుధాకర్ కనకదుర్గమ్మ దంపతులు కుటుంబ సమేతంగా వచ్చి అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గాలయగూడెం శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సుధాకర్ కనదుర్గమ్మ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు





## 12న రాష్ట్ర వ్యాప్త మన్యం

# బంద్‌కు పూర్తి మద్దతు

- ◆ భారత రాజ్యాంగాన్ని గౌరవిద్దాం - భారత రాజ్యాంగ చట్టాలను కాపాడుకుందాం
- ◆ ఆదివాసీల భూములకు రక్షణగా 1/70 చట్టం
- ◆ ఆదివాసి సంక్షేమ పరిషత్ 3898/90



**చింతూరు నవభూమి న్యూస్** :స్పీకర్ అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఫిబ్రవరి 12న రాష్ట్రవ్యాప్త మన్యం బందుకు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి ఐక్యకార్యాచరణ కమిటీ పిలుపునిచ్చింది. ఈ బందుకు ఆదివాసి సంక్షేమ పరిషత్ పూర్తి మద్దతు తెలియజేస్తుందని ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు సోడే ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ పట్నం టూరిజం పారిశ్రామికవేత్తల సమావేశంలో షెడ్యూల్ ప్రాంతంలో ఎస్టీలు పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టలేరని, ఎస్టీలను చులకన చేస్తూ మాట్లాడుతూ, 1/70 భూ బదలాయింపు నిషేధ చట్టాన్ని సవరణ చేయడానికి ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కలెక్టర్లకు సూచించడాన్ని నిరసిస్తూ ఈనెల 12 వ తేదీన రాష్ట్రవ్యాప్త మన్యం బందుకు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ పిలుపునిచ్చిందని, శాంతియుత బంద్ 1/70 చట్టం అసెంబ్లీ పరిధిలో మార్పులు, చేర్పులు, తొలగింపులు చేయడానికి అవకాశం ఉండదని, రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు పేరా 5 (2) ప్రకారం టి.ఏ.సి తో కూడిన గవర్నర్ ద్వారా చట్టం చేయబడిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. 5వ షెడ్యూల్ ప్రాంతంలో ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని,ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్లోనే ప్రతీ ఒక్క నిర్ణయాలు జరగాలని అన్నారు.భారత రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలను పరిరక్షణలోనే భాగంగా ఫిబ్రవరి 12న రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్ కు ఆదివాసి సంక్షేమ పరిషత్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని అన్నారు. ఈ సమావేశంలో మినప నాగేశ్వరరావు , సోడే రాఘవయ్య ,తమ్మయ్య ,కుంజ శ్రీను , భాస్కర్, పోడియం లక్ష్మణరావు, సోడే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు ఉంగుటూరు నియోజవర్గాల్లో సాగునీటికి

# ఇబ్బంది లేకుండా చర్యలు

- ◆ గోదావరి కాల్వ ప్రాజెక్ట్ చైర్మన్ మురళీ కృష్ణంరాజు. డీసీ చైర్మన్ వెలమటి రాంబాబు. మాగంటి నవీన్ చంద్ర బోస్
- ◆ పాలగూడెం లాకులు వద్ద నీటిని పరిశీలించిన సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు అధికారులు
- ◆ అవసరమైతే తాడిపూడి(పట్టిసీమ) ఎత్తిపోతల పథకం నీళ్లు గోదావరి కాలవకు
- ◆ మళ్ళించైనా ఆఖరి రైతు వరకు సాగు నీరు అందిస్తాం





**దెందులూరు ఫిబ్రవరి 11 నవభూమి** నీటి ఎద్దడి వచ్చిన నేపథ్యంలో రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సహాయ సహకారాలతో కృష్ణ గోదావరి కాలువలకు పోలవరం పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా నీరు మళ్లించైనా ప్రతి ఎకరాకు చివరి ఎకరా వరకు ఎండిపోకుండా సాగునీరు అందించేలా ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని గోదావరి కాల్వ ప్రాజెక్ట్ చైర్మన్ మురళీకృష్ణంరాజు. మల్కాపురం దెందులూరు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు మరియు గోదావరి కాలువ డిసి చైర్మన్ వెలమాటి రాంబాబు. జాలిపూడి డిసి చైర్మన్ మాగంటి నవీన్ చంద్రబోస్. దెందులూరు నీటి సంఘం అధ్యక్షులు పర్వతనేని రంగారావు అన్నారు. మంగళవారం దెందులూరు మండల పరిధిలోని గుండుగోలను ఉంద్రాజవరం గోదావరి కాల వద్ద ఇరిగేషన్ ఎస్ ఈ నాగార్జున రావు. డిఇ సుబ్రహ్మణ్యేశ్వర రావు. ఏ ఈ తో కలిసి అన్ని సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు డీసీ చైర్మన్ లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రైతులకు సాగునీటి ఇబ్బందులు వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా కాలవలో ఉన్న కర్ర నాచు తొలగింపు కాలవల్లో అడ్డుపడుతున్న గుర్రపు డెక్క తొలగించి సాగునీరు అందిస్తూ అవసరమైతే పోలవరం కాల్వ ద్వారా తాడిపూడి. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారానైనా గోదావరి కాలువ లోకి నీరు మళ్లించి సాగునీటి ని అందిస్తామని అన్నారు. వారితోపాటు పలువురు అధికారులు రైతు సంఘం నాయకులు కస్తుర్తి రామకృష్ణ. పలువురు రైతులు ఉన్నారు

## ఘనంగా సూర్యారావుపేటలోని చింతపల్లి రాజుల ఆధ్వర్యంలో సాయిబాబా ఆలయంలో 21 వార్షికోత్సవం



**దెందులూరు ఫిబ్రవరి 11 నవభూమి** దెందులూరు నియోజకవర్గం లోని పెదవేగి మండలం సూర్య రావుపేట- రాట్నాలమ్మకుంట అమ్మవారి దేవస్థానం వెళ్లే రోడ్డులోని పరిధిలోని చింతపల్లి చంద్రరాజు బ్రదర్స్ నివాసం వద్ద సాయిబాబా 21వ వార్షికోత్సవ వేడుకలు చింతపల్లి చంద్రరాజు బ్రదర్స్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా సాయిబాబా కు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు అనంతరం సాయిబాబా 21వ వార్షికోత్సవ సందర్భంగా భారీ అన్నదానాన్ని చింతపల్లి చంద్ర రాజు మరియు వారి బ్రదర్స్ సహకారంతో నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు

## గొప్ప ఔదార్యం

### డాక్టర్ భూమిక రోడ్డు ప్రమాదంలో మృతి కూతురి అవయవాలను దానం చేసి ఐదుగురికి ప్రాణం పోసిన తండ్రి నంద కుమార్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం ఫిబ్రవరి 11 నవభూమి** శ్రీ సత్య సాయి జిల్లా తలుపుల మండలం, నంగివడ్లపల్లి గ్రామానికి చెందిన నంగి భూమిక అకాల మృతిచెందడం చాలా బాధాకరం. హైదరాబాద్ కామినేని ఆసుపత్రుల్లో ఇంటర్న్ డాక్టర్‌గా (హౌస్ సర్జన్) పని చేస్తున్న భూమిక, ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్ అయితే, ఆమె తండ్రి నంగి నంద కుమార్ రెడ్డి ఎంతో గొప్ప మనోధైర్యంతో తన కుమార్తె కాలేయం, మూత్రపిండాలు, గుండె, ఊపిరితిత్తులను దానం చేసి ఐదుగురికి కొత్త జీవితం ఇచ్చారు. ఈ మహోన్నత నిర్ణయం అందరికీ స్ఫూర్తిదాయకం. భూమిక కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తెలియజేశారు.ఆ దేవుడు వారి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వాలని వేడుకున్నారు. వారి ఔదార్యానికి హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు.

## అరటికాయలతో భీమ నాగలింగేశ్వర స్వామికి అలంకరణ

**దెందులూరు ఫిబ్రవరి 11 నవభూమి** మండలంలోని గాలాయగూడెం గ్రామంలోని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయ ఆవరణలో ఉన్న అత్యంత పవిత్రమైన శ్రీ భీమ నాగ లింగేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం గాలయగూడెం ఆలయ గ్రామ కమిటీ శివలింగానికి ప్రత్యేక అరటికాయలతో ప్రత్యేక అలంకరణ చేయించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు.



### వ్యాపారులకు, దళారులకు

# కొమ్ముకాస్తున్న ప్రభుత్వం

- రైతుల కష్టాలు మంత్రులకు కనిపించవా?
- ఏ పంటకూ గిట్టుబాటు ధర లేని దయనీయం
- ఒక్క సమీక్ష చేసే ఓపిక ప్రజాప్రతినిధులకు లేదా?
- వ్యాపారులు, దళారులకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వం




**అనంతపురం ఫిబ్రవరి 2 నవభూమి** ఆరుగాలం శ్రమించి పంటలు సాగు చేస్తే గిట్టుబాటు ధరలు అందక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. రైతాంగాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం వ్యాపారులు, దళారులకు కొమ్ముకాస్తోందని మండిపడ్డారు. సోమవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగు చేసిన ఏ పంటకూ గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పందుతుంటే ఉమ్మడి జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఒక్క సమీక్ష చేసే ఓపిక కూడా ప్రజాప్రతినిధులకు లేకపోవడం శోచనీయమని తెలిపారు. ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుని అధికారంలోకి వచ్చాక మాటలకే పరిమితం అవుతున్నారని విమర్శించారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు నిత్యం గత ప్రభుత్వం, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పింఛన్ల పంపిణీ మాత్రమే చేస్తున్నారన్నారు. వైసీపీ హయాంలో 64 లక్షల మందికి పింఛన్లు అందిస్తే ఇప్పటికే ఈ ప్రభుత్వం 1.50 లక్షల పింఛన్లకు కోత పెట్టిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్ అందిస్తానని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. 9 నెలలు కూడా కాకుండానే ఏకంగా రూ.1.26 లక్షల కోట్లు అప్పు తెచ్చారన్నారు. ప్రతి మంగళవారం అప్పుల వారంగా మార్చిన ఘనత చంద్రబాబుదని విమర్శించారు. ఎన్నికలకు ముందు సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు.. అప్పులు సృష్టిస్తూ అన్ని వర్గాలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. .పంటలకు గిట్టుబాటు ధర ఏదీ? కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతాంగం కష్టాలను పట్టించుకోవడం లేదని అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్భాటంగా మద్దతు ధర ప్రకటించినా క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ప్రయోజనం కలగడం లేదన్నారు. పంట అంతా దళారుల పాలవుతోందన్నారు. రైతులు శనగ విత్తనం వేసే సమయంలో క్వింటాల్ ధర రూ.7800 నుంచి రూ.8 వేలు ఉంటే ఈ రోజు రూ.5500కు పడిపోయిందన్నారు. ఇందులో కూడా రంగు మారిందని చెప్పి క్వింటాల్‌కు 10 నుంచి 15 కిలోలు ఉచితంగా ఇవ్వాలని అంటున్నారన్నారు. కందులు గత ఏడాది క్వింటాల్ రూ.9 వేల నుంచి రూ.10 వేలు పలికితే నేడు రూ.6300 నుంచి రూ.6400 ఉందన్నారు. కొర్రలు గత ఏడాది రూ.6 వేలు ఉంటే ఇప్పుడు రూ.2300 ఉందన్నారు. మొక్క జొన్న కూడా గత ఏడాది రూ.6 వేల నుంచి రూ.8 వేల వరకు ధర పలికితే నేడు రూ.2 వేలు మాత్రమే ఉందన్నారు. ఇక వేరుశనగ రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. 40 కేజీల బస్తా గత ఏడాది రూ.3600 నుంచి రూ.3800 ఉండేదని, కానీ నేడు రూ.2600కు పడిపోయిందన్నారు. పత్తి మద్దతు ధర రూ.7412 ఉంటే రూ.5500 కే అమ్ముకునే పరిస్థితి వచ్చిందన్నారు. మిరప (క్వాలిటీ) గత ఏడాది రూ.40 వేల నుంచి రూ.41,500 ఉంటే నేడు రూ.7 వేల నుంచి రూ.9 వేలు పలుకుతోందని చెప్పారు. సాధారణ మిరప గతంలో రూ.25 వేల నుంచి రూ.30 వేలు పలికితే నేడు కేవలం రూ.5500కు అమ్ముకుంటున్నారని అన్నారు. అరటి పంట పది రోజు క్రితం వరకు టన్ను రూ.30 వేలు ఉంటే నేడు రూ.23 వేలకు పలుకుతోందన్నారు. చీనీ రైతులు కూడా తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు. 10 టన్నులకు 2.5 టన్నులు సూట్ రూపంలో వసూలు చేస్తున్నట్లు చెప్పారు. ఇలా అన్ని పంటల పరిస్థితి దారుణంగా ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. మరోవైపు భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయని.. హెచ్ఎల్‌సీ, హెచ్ఎన్ఎస్ఎస్ పరిసర ప్రాంతాల్లో మాత్రమే నీళ్లు ఉన్నాయన్నారు. అసలు భూగర్భ జలాలే ఇంకిపోతున్న తరుణంలో 9 గంటల ఉచిత విద్యుత్ వద్దే వద్దు అని రైతులుమొరపెట్టుకుంటున్నారని తెలిపారు. .క్షేత్రస్థాయిలో వైపల్యాలు కన్పించడం లేదా? క్షేత్రస్థాయిలో రైతాంగం పడుతున్న కష్టాలు ఎమ్మెల్యేల నుంచి ముఖ్యమంత్రి వరకు కన్పించడం లేదా? అని అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల్లో ఖర్చు చేశాం.. ఇప్పుడు సంపాదించుకుంటాం అనే రీతిలో ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కళ్లు తెరవాలని సూచించారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్య కూడా ఎదురవుతోందని.. ఇప్పటికే శింగనమల, నార్పల, పామిడి వంటి మండలాల్లో నీటి ఇక్కట్లు ప్రారంభం అయ్యాయని తెలిపారు. రైతు సమస్యలతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ప్రతి సోమవారం స్పందనలో ఇస్తున్న అర్జీలకు కూడా పరిష్కారం లభించడం లేదన్నారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఈర్వోలు నిర్లక్ష్యం వీడి పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు.మందుబాబులనూ మోసం చేసిన చంద్రబాబు అలవికాని హామీలతో అన్ని వర్గాలను మోసం చేసినట్టే మందుబాబును కూడా చంద్రబాబు మోసం చేశారని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. రైతులు పండిచిన పంటకు గిట్టుబాటు ధర లేదు గానీ, మద్యం అమ్ముకునే వాళ్లకు మాత్రం కమీషన్లు పెంచుతున్నారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా మద్యం వ్యాపారంలో మంత్రులు, ఎమ్మెల్యేల భాగస్వామ్యం ఉందన్నారు. అందుకే మార్జిన్ పెంచి దండుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రభుత్వానికి మద్యం ద్వారా ఏటా రూ.30 వేల కోట్ల ఆదాయం వస్తుందని.. 14 శాతం మార్జిన్ పెంచడం వెనుక ప్రభుత్వ అధినేత, వ్యాపారస్తులకు మధ్య అగ్రిమెంట్ జరిగిందన్నారు. మరోవైపు ఎక్కడ చూసినా బెల్ట్ షాపులు వెలుస్తున్నాయన్నారు. ఏపీలో మార్జిన్ పెంచి ముడుపులు తీసుకోవడంతో పాటు కర్ణాటక నుంచి మద్యం తెచ్చి బెల్ట్‌షాపులకు తరలించి అక్రమార్జనకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబును చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుతో తలదించుకుంటుంది.. లేదంటే ఇన్ని రంగులు మార్చలేనని పారిపోతుంది అంటూ ఎద్దేవా చేశారు.

## ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖర్ ప్రసారంలో ఎమ్మెల్యే ఆనందరావు

**అమలాపురం (నవభూమి)** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం, అమలాపురం పట్టణం 2, 4, 28, 29, 30వ వార్డులలో గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు విస్తృత స్థాయిలో ఎన్నికల ప్రచారాన్ని చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి శ్రీ పేరాబత్తుల రాజశేఖరం గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే గారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పెచ్చెట్టి బాబు , ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు , అమలాపురం పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నేతాజీ గారు,జిల్ల బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ గారు, మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ గారు, జనసేన నాయకులు కల్వకోలను తాతాజీ గారు, నల్లా శ్రీధర్ ,యెడిదా శ్రీను గారు ఆర్డీఎస్ ప్రసాద్ , కంచిపల్లి అబ్బులు గారు, జిల్లా టిడిపి మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి , జిల్లా టిడిపి అధికార ప్రతినిధి నల్లా స్వామి, కర్రి రామస్వామి గారు, మాకిరెడ్డి పూర్ణిమ మరియు ఆయా వార్డుల కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అచ్చమ్మ పేరంటాల్లమ్మ తల్లిని దర్శించుకున్న టిడిపి కీలక నేత

### నియోజకవర్గం కస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి









**దెందులూరు ఫిబ్రవరి 10 నవభూమి** జిల్లాలోని కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామదేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు దెందులూరు నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి దంపతులను ను గాలాయగూడెం తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. తమ ఆహ్వానాన్ని మన్నించి శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని దర్శించుకునేందుకు వచ్చిన టిడిపి నాయకులను ఆలయ కమిటీ టిడిపి విభాగం నాయకులు శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గారపాటి కొండయ్య చౌదరి దంపతులు అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ని దర్శించుకునేందుకు వచ్చిన పలువురు ప్రముఖులను ఆలయ కమిటీ సభ్యులు బోకే పూలదండలను అందించి స్వాగతం పలికారు

## ఘనంగా లూర్ధుమాత 16వ వార్షికోత్సవం

**ఉప్పలగుప్తం (నవభూమి)** సరిపల్లి గ్రామంలో గెడ్డం సుబ్బారావు మేరి అంజలి దంపతులచే నిర్మించబడిన లూర్ధుమాత మందిరం 16 వ వార్షికోత్సవ మహోత్సవములు ఘనంగా జరిగాయి. శాంతినగర్ విచారణ గురువులు రెవ. రెం. ఫా,,నత్త పౌలు , అంతర్వేది విచారణ గురువులు రెవ. రెం ఫా,డి. భూషణం పరిశుద్ధ దివ్యబలిపూజ సమర్పించబడినది. అనంతరం సుబ్బారావు తల్లి, తండ్రులైన స్వర్గీయ గెడ్డం దావీదు మహాలక్ష్మి గార్ల జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులచే సరిపల్లి గ్రామ సర్పంచ్ గెడ్డం స్వరూపసురేష్ చేతులమీదుగా వివిధ గ్రామాల నుండి వచ్చిన వితంతువులకు, వృద్ధులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం 9 గ్రామాలనుండి వచ్చిన ప్రజలందరికి చక్కటి విందును కూడా సుబ్బారావు కుటుంబసభ్యులు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమం లోమరకన్యలు,స్థానిక పాస్టర్ గారయినటువంటి బడుగు ఫ్రాన్సిస్, వివిధ గ్రామాల పాస్టర్లు, సంఘపెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.



### పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యంగా విధులు నిర్వహించిన

# సచివాలయ ఇంచార్జ్

- పరిపాలనా కార్యదర్శులకు షోకాజు నోటీసులు జారీ చేయండి
- ఆస్తి పన్ను బకాయిల వసూళ్లను వేగవంతం చేయండి
- అధికారులను ఆదేశించిన కమిషనర్ సూర్య తేజ






**నెల్లూరు,ఫిబ్రవరి 11,(నవభూమి)::** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఆస్తి పన్ను, నీటి పన్ను,ఖాళీ స్థలం పన్ను,షాపు రూముల బాడుగలు,పన్నుల వసూళ్లకై నిర్దేశించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేసి,100 శాతం లక్ష్యాలను సాధించాలని రెవెన్యూ విభాగం అధికారులు,సచివాలయ పరిపాలనా కార్యదర్శులను కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు.నెల్లూరు నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులు, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులతో కమాండ్ కంట్రోల్ విభాగంలో మంగళవారం వారాంతపు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు ప్రతిరోజు మిగిలిన కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించి నిర్దేశించిన పలు లక్ష్యాలను సాధించే దిశగా విధులను పంచుకొని పూర్తిస్థాయిలో పూర్తి అగునట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు.సచివాలయ పరిధిలోని స్థానిక సమస్యలు పరిష్కారమయ్యేలా ప్రయత్నించాలని,అవసరమైన ఎడల ఉన్నతాధికారులకు తెలియచెసి సమస్యను పరిష్కరించే విధముగా చర్యలు తీసుకోవాలని సూచించారు.వార్డు సచివాలయ కార్యదర్శులు అంతా విధుల నిర్వహణలో అత్యంత క్రమశిక్షణను పాటించాలని సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా సాధించేలా కృషి చేయాలని తెలిపారు. పన్నుల వసూళ్లకు ప్రతిరోజు ఉదయం నుంచి క్షేత్రస్థాయిలో ఆస్తి పన్ను, నీటి చార్జీలు వసూళ్ళ కొరకు పర్యటించాలని సూచించారు. పన్నుల వసూళ్ల లక్ష్యాలను సాధించేందుకు వార్డు సచివాలయ అన్ని విభాగాల కార్యదర్శులను సమన్వయం చేసుకుని వ్యవహరించాలని సూచించారు. పన్ను బకాయిలు ఉన్న ప్రతి ఒక్క ఆస్తి యజమానికి నోటీసులు జారీ చేసి నిర్దేశించిన సమయంలోపు చెల్లించని పక్షంలో తాగునీటి కుళాయి కనెక్షన్ తొలగిస్తామని హెచ్చరికలు బకాయిదారులకు తెలియజేయాలన్నారు. అందుబాటులో లేని భవన యజమానులను ఫోన్ ద్వారా సంప్రదించి ఆన్లైన్ పేమెంట్ చేయించేలా తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.ఈ ఆర్థిక సంవత్సరం మార్చి నెల 31వ తేదీ నాటికి నిర్దేశించిన లక్ష్యాలను అందుకోని కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మొండి బకాయిదారులను గుర్తించి మున్సిపల్ చట్ట ప్రకారం వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే సచివాలయం పరిధిలోని నూతన భవనములు,అదనపు నిర్మాణాలు చేపట్టి పూర్తి అయిన భవనములను కార్యదర్శులు గుర్తించి వాటిని ఆస్తిపన్ను పరిధిలోకి వచ్చేలా చర్యలు,అలాగే రెవిన్యూ ఇనిస్పెక్టర్లులు,అడ్మిన్, ఇన్చార్జి పరిపాలనా కార్యదర్శులుగా వున్న కార్యదర్శులు పన్ను వసూళ్లపై శ్రద్ధ వహించవలసినదిగా ఆదేశించారు.పన్నుల వసూళ్ల లక్ష్యాలను సాధించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందుకు పి రమ్య – రామ్మూర్తి నగర్,ఎం సాయి పూజ – ఆదిత్య నగర్, జె.జయలక్ష్మి – బర్మాషల్ గుంట వార్డు సచివాలయ ఇంచార్జ్ పరిపాలనా కార్యదర్శులకు షోకాజు నోటీసులు జారీ చేయమని కమిషనర్ ఆదేశించారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ రెవెన్యూ అధికారి ఇనాయతుల్లా, సూపరింటెండెంట్ శ్రీనివాసులు,ఇన్స్పెక్టర్లు,శరత్, సందీప్,వంశీదర్ రెడ్డి,కార్తీక్ రెడ్డి,శ్రావణ్,వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి చొరవతో మణికేశ్వరం గ్రామంలో ప్రత్యేక ఆధార్ శిబిరం

**మణికేశ్వరం, ఫిబ్రవరి 11 (నవభూమి)** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవతో మణికేశ్వరం గ్రామంలో మంగళవారం ప్రత్యేక ఆధార్ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా అన్నారు.అద్దంకి మండల వ్యాప్తంగా దాదాపు అన్ని గ్రామాల పరిధిలో ప్రత్యేక ఆధార్ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామ ప్రజలు అధికారుల దృష్టికి పలుమార్లు సమస్యను దృష్టికి తీసుకు వెళ్ళిన ఒకసారి కూడా ప్రత్యేక ఆధార్ శిబిరం ఏర్పాటు చేయలేదని, దీంతో గ్రామస్తులు అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు కొత్త కార్డులు, సవరణలు మరియు ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి

### ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు కరిముల్లా

మణికేశ్వరం గ్రామ తెదేపా నేతలు సమస్యను తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం మణికేశ్వరం గ్రామంలో ప్రత్యేక ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేసారు. దీంతో గ్రామస్తులు మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బడావలి,మీరావలి,బుల్లియ్య,రఫీ,మేకల ఆదినారాయణ, మౌలాలి,మాథ్యూస్,బలరామి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మస్తాన్ వలి,వి ఆర్వో ధారవి, వెల్ఫేర్ అసిస్టెంట్ అంకారావు, మరియు సచివాలయ, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.






## ప్రకాశం జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీని సన్మానించిన ఎస్సీ పాలెం యూత్



ఎర్రగొండపాలెం. పుల్లలచెరువుమండల.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి . వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ సహకారంతో ప్రకాశం జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ నియమితులైన కోర్లకుంట జానకి రఘును కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పుల్లలచెరువు మండల ఎస్ . సి సెల్ ధ్యక్షులు లింగంగుంట్ల ప్రసాద్, పుల్లలచెరువు మండల యం ఆర్. పి . ఎస్. అధ్యక్షుడుఆ రేవుల ఇస్సాక్ ,పుల్లలచెరువు మండల ఎస్ . సి. పాలెం నాయకులు వీరదాసు సుబ్బయ్య ,లింగంగుంట్ల గాలికోటయ్య,ఆరెవుల ఏసోబు , చిరదల. చిన్న ,చీరదల దానయ్య ,బడిపాటి వెంకటేష్ ,ఎలీషా ,వెంకటేష్ ,గ్లాడ్సన్ ,మణిబాబు ,అశోక్ ,స్టాలిన్ ,గురవయ్య , తదితరులు.

## ఆంధ్ర విద్యార్థి సంఘం నాయకులకు ఘనసన్మానం



దెందులూరు, ఫిబ్రవరి 10: ఏలూరు నారాయణ జూనియర్ కళాశాలలో ఆంధ్ర విద్యార్థి సంఘం నాయకులకు ఘనంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈనెలలో విశాఖపట్నంలో జరిగిన ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర మహాసభల్లో దెందులూరు మండలం, పోతునూరు గ్రామానికి చెందిన గుడిపూడి రోహిత్ కుమార్ ఏలూరు జిల్లా ప్రెసిడెంట్ గా ఎన్నికైన సందర్భంగా ప్రత్యేకంగా విద్యార్థి సంఘం నేతలు నాయకులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈయనతోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వంశీ మరియు శివ, ఏలూరు జిల్లా కౌన్సిల్ టీం సభ్యుడిగా సాయి మనోజ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి కూడా ఘనంగా సన్మానం నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం, విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థుల సమస్యలపై చర్చించి, భవిష్యత్తులో విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతామని తెలిపారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులు, సంఘం కార్యకర్తలు, పలువురు ప్రముఖులు హాజరై విజయవంతం చేశారు.

## కూటమి ఎమ్మెల్సీఅభ్యర్థి రాజశేఖర్ మద్దతుగా ప్రసారం

ఉప్పలగుప్తం(నవభూమి) ఉప్పలగుప్తం మండలం ఎన్ కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం తెలుగుదేశం గ్రామ కమిటీ అధ్యక్షుడు లంకే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి ఎమ్మెల్సీ కూటమిఅభ్యర్తి పేరాభత్తుల రాజశేఖరం ఆ గ్రామంలో ప్రసారం నిర్వహించి ఇంటింటికి మీ ఓటు అమలువైన ఓటు రాజశేఖర్ కి వేయాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రవణం మధు, అరదాని శ్రీను, నవుండ్రు శ్రీను తదితరులు పాల్గొన్నారు



### ఫ్లోర్ పాయింట్ల వద్ద పూలమొక్కల

# కుండీలను ఏర్పాటు చేయండి

- నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ
- పలు డివిజన్లో పర్యటించిన కమిషనర్ సూర్య తేజ



నెల్లూరు,ఫిబ్రవరి 11,(నవభూమి)::నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తున్న ఫ్లోర్ పాయింట్లను గుర్తించి,ఆయా ప్రాంతాలను శుభ్రపరిచి అక్కడ పూల మొక్కల కుండీలను ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు.పారిశు ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం 43వ డివిజన్ కోటమిట్ట,జండా వీధి,కుమ్మరి వీధి,ఫిష్ మార్కెట్ తదితర ప్రాంతాలలో కమిషనర్ పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటమిట్ట షాది మంజిల్ ప్రాంతం నుంచి ఏర్పాటు చేసి ఉన్న డివైడర్ పై మొక్కలకు ట్రిమ్మింగ్ చేసి డివైడర్లు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.డ్రైను కాలువల్లో పూడికతీత అనంతరం రోడ్లపై సిల్టును ఉంచరాదని,ఎప్పటికప్పుడు తరలించేయాలని ఆదేశించారు.ప్రధానమైన ప్రాంతాల్లో వ్యర్థాలు వేయకుండా పూల మొక్కలు కుండీలను ఫెన్సింగ్ తో పాటు ఏర్పాటు చేసినందుకు స్థానిక శానిటేషన్ సెక్రటరీ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ లను కమిషనర్ ప్రశంసించారు.ప్రతి సచివాలయ సెక్రెటరీకి 100 పూలకుండీల మొక్కలను అందజేసి వారి డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసుకొనెలా,మొక్కలకు రక్షణ కల్పించేలా ఫెన్సింగ్,క్రమం తప్పకుండా నీటిని పోసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ను కమిషనర్ సూచించారు.స్థానిక చేపల మార్కెట్ సమీపంలోని సబ్ స్టేషన్ వద్ద ఉన్న ఐలాండ్ లో గతంలో సూచించిన విధంగా పచ్చదనాన్ని మెరుగుపరిచి అందంగా తీర్చిదిద్దారని, ఇదేవిధంగా మరికొన్ని ప్రాంతాలను గుర్తించి ఐలాండ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం స్థానిక ఫిష్ మార్కెట్ సమీపంలోని అన్నా క్యాంటీన్ ను కమిషనర్ సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు.క్యాంటీన్లోని వాటర్ ప్లాంట్ ను క్రమం తప్పకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరికి టోకెన్ విధానం ద్వారానే ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య,ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్,వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్,ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ, సచివాలయ సెక్రటరీలు,సిబ్బంది పాల్గొన్నారు.

### షుగర్ ఫ్యాక్టరీ రైతులు పట్ల కూటమి నాయకులు

# మొసలి కన్నీరు:సిపిఎం

మాడుగుల ఫిబ్రవరి 11 నవభూమి (చోడవరం)గోవాడ షుగర్ ఫ్యాక్టరి రైతులు పట్ల కూటమి నాయకులు మొసలి కన్నీళ్లు కారుస్తూ రైతులను మోసం చేసె ప్రయత్నం చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న పేర్కొన్నారు.మంగళవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ షుగర్ ఫ్యాక్టరి రైతులు పరిస్థితి రోజు రోజుకు అధ్వానంగా తయారవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. కష్టాల్లో ఉన్న రైతులను కార్మికులను ఆదుకోవసింది పోయి అదికారంలో ఉన్న కూటమి నాయుకులే రైతులు కార్మికుల సమస్యలు పట్ల మొసలి కన్నీరు కారుస్తూ ఉద్యమాలు చేపడుతామని రైతులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని అగ్రహారం వ్యక్తం చేశారు.ఎన్నికలు హామీల్లో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్ జిల్లా లోని అన్ని షుగర్ ప్యాక్టరిలు ఆదునికరిస్తామని పూర్వ వైభవం తీసుకువస్తామని రైతులను ఆదుకుంటామని , రైతు ఓట్లు తో గెలిచి ఇప్పుడు నోటికి స్టిక్కర్ అంటించుకున్నారని విమర్శించారు.ఇప్పుడు కూటమిలో భాగస్వామ్యం పక్షమైన చోడవరం జనసేన ఇన్ చార్జి పి వి యస్ ఎన్ రాజు రైతులను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని తెలిపారు.ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి షుగర్ ప్యాక్టరి సమస్యలు తీసుకోని వెళ్లి పరిష్కారం చేస్తామని మొన్నటి వరకు పవన్ కల్యాణ్ కు సమస్యలు తెలియ జేసినట్లు పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించినట్లు ప్రకటనలు చేసి ఇప్పుడు రైతులు సమస్యలు పరిష్కరించాలని లేదంటే ఉద్యమాలు చేస్తామని ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు.మరోవైపు బిజెపి బాగస్వామ్య పక్ష రైతు సంఘాలు షుగర్ ఫ్యాక్టరినీ ఆదుకోవాలని రైతులకు న్యాయం చేయాలని ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు.అంటే అదికారంలో ఉన్నది ఎవరు ఉద్యమాలు చేస్తున్నది ఎవరు? పరిష్కారం చేయవలసింది ఎవ్వరు? అని వెంకన్న ప్రశ్నించారు? రైతులు అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకోని రైతులను మోసం చేయాలని కూటమి నాయకులు ప్రయత్నం చూస్తున్నారని తెలిపారు.రైతులు అన్న , రైతులు సమస్యలు అన్న ప్రభుత్వానికి లెక్క లెదన్నారు.గత సంవత్సరం చేరకు వేసిన రైతులకు నేలలు తరబడి పని చేసిన కార్మికుల భకాయిలు చెల్లించడానికి అతి గతి లెదన్నారు.రోజులు తడబడి రైతులు ప్యాక్టరి బైట చేరకు బల్లుతో నిద్ర హరాలు మానిసి పడిగాపులు కాయవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు నాటకాలు కట్టి పెట్టి రైతులు , కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రైతులకు ఇచ్చిన హమి ప్రకారం ప్రాక్టరిని ఆదుకరించి పూర్వం వైభవం తీసుకురావాలని లేదంటే రైతులు ఆగ్రహానికి గురికాక తప్పదని వెంకన్న హెచ్చరించారు.



## మూడు సెంట్లస్థలం 5లక్షల రూపాయలు మంజూరు చేయాలి:సిపిఎం

మాడుగుల ఫిబ్రవరి 11 నవభూమి : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక తహసిల్దార్ కార్యాలయం లో సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో సోమవారం ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇల్లు లేని వారికి సెంటున్నర స్థలం ఇచ్చిందని అన్నారు.ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన హామీ మేరకు ఇల్లు లేని వారికి మూడు సెంట్ల స్థలం , ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలి అని అన్నారు.అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.అలాగే గత ప్రభుత్వం ఇల్లు స్థలం ఇచ్చిన వారందరికీ కూడా 3 సెంట్ల స్థలం 5 లక్షల రూపాయలు ఇల్లు నిర్మాణానికి అందజేయాలని తెలిపారు. ఈ కార్యాలయం సిపిఎం నాయకులు పాల్గొన్నారు.



## మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైసీపీ నేత ఆలూరు



**అనంతపురం జనవరి 11 నవభూమి** విజయవాడ తాడేపల్లి కేంద్ర పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని వైసిపి నేత మాజీ ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు.

## అచ్చమ్మ పేరంటాల్లమ్మ తల్లిని దర్శించుకున్న

### ఏపీ స్టేట్ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్. వెన్నమనేని రాజా. యలమర్తి శీను బాబు

**దెందులూరు ఫిబ్రవరి 11 నవభూమి** జిల్లాలోని కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా సంతాన లక్ష్మిగా పేరుపొందిన దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామదేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు . ఏపీ స్టేట్ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మహేష్ యాదవ్ ను. సానిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ మరియు సానిగూడెం సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు యలమర్తి శీను బాబు దంపతులు. గాలాయగూడెం. అక్కిరెడ్డిగూడెం. గంగన్నగూడెం గ్రామాల కీలక తెలుగుదేశం పార్టీ నాయకులు. మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు చెన్నమనేని రాజా దంపతులు శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాలాయగూడెం తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. తమ ఆహ్వానాన్ని మన్నించి శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లిని దర్శించుకునేందుకు వచ్చిన టిడిపి నాయకులను ఆలయ కమిటీ టిడిపి విభాగం నాయకులు శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించారు. పేరంటాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ని దర్శించుకునేందుకు వచ్చిన పలువురు ప్రముఖులను ఆలయ కమిటీ సభ్యులు బోకే పూలదండలను అందించి స్వాగతం పలికారు







### ఇంటర్నెట్ ఆన్‌లైన్ లావాదేవీల పట్ల

# అప్రమత్తంగా ఉండాలి

- ◆ సైబర్ మోసాల బారిన పడకుండా సురక్షితమైన ఇంటర్నెట్ పద్ధతులను వినియోగించాలి
- ◆ విక్రమసింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య విజయభాస్కర్‌రావు





**నెల్లూరు,ఫిబ్రవరి 11,(నవభూమి)::**యువత ఇంటర్నెట్ లావాదేవీలను అత్యంత అప్రమత్తంగా, సురక్షితంగా వినియోగించుకోవాలని విక్రమ సింహపురి యూనివర్శిటి ఉపకులపతి ఆచార్య యస్ విజయభాస్కర్‌రావు పేర్కొన్నారు. వెంకటాచలం మండలం కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ సూచనల మేరకు విఎస్ యు,జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, ఎన్ ఐసి సంయుక్త ఆధ్వర్యంలో సేఫర్ ఇంటర్నెట్ డే-2025 (సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగం)పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వీసీ ఆచార్య విజయభాస్కర్‌రావు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ రోజురోజుకి పెరుగుతున్న ఇంటర్నెట్ ఆన్‌లైన్ వినియోగంతో ప్రయోజనాలతో పాటు సైబర్ నేరాలు కూడా ఎక్కువవుతున్నాయన్నారు. నేటి ఆధునిక సాంకేతిక ప్రపంచంలో ఇంటర్నెట్ అనేది మన జీవనగమనంలో ఒక భాగంగా మారిపోయిందన్నారు. ఇంటర్నెట్ వినియోగం వల్ల ప్రయోజనాలతో పాటు నష్టాలు కూడా ఎక్కువగా వున్నాయని,ముఖ్యంగా ఆన్‌లైన్ నగదు లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రపంచంలోని అత్యంత ఎక్కువగా యూపిఐ నగదు లావాదేవీలు మన దేశంలోనే జరుగుతున్నాయన్న వీసీ,ఓటీపీ,డెబిట్,క్రెడిట్ కార్డుల సివివి నెంబర్లు,మన వ్యక్తిగత పాస్‌వర్డ్‌లు, యూజర్ ఐడిలు అత్యంత భద్రంగా ఉంచుకోవాలన్నారు. ఆన్‌లైన్ లావాదేవీలను పలుసార్లు ధ్రువీకరించుకున్న తరువాతనే చేయాలన్నారు. యువత అందరూ కూడా ఆన్‌లైన్ ద్వారా సులభంగా వచ్చే డబ్బులకు ఆశపడి సైబర్ మోసాల బారినపడుతున్నారని, వీటిపట్ల అవగాహనతో జాగ్రత్తగా వుండాలన్నారు. అన్ని లావాదేవీలను సురక్షితమైన పద్ధతుల్లోనే చేయాలని, వీటిపై అందరికి అవగాహన కల్పించాలని సూచించారు. తొలుత ఎన్ఐసి సమాచార అధికారి వి.సురేష్ బాబు సైబర్ మోసాల పట్ల విద్యార్థులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఫేక్ వెబ్‌సైట్లు, వాట్సప్,ఇన్‌స్టాగ్రామ్,ఫేస్‌బుక్ యాప్‌లు,ఆన్‌లైన్ మోసాల బారినపడకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, సైబర్ మోసాలను ఎలా గుర్తించాలి, సురక్షితమైన ఇంటర్నెట్ వినియోగ పద్ధతులు మొదలైన అంశాలపై క్లుప్తంగా విద్యార్థులకు వివరించారు. జిల్లా లీడ్‌బ్యాంకు మేనేజర్ పి శ్రీకాంత్ ప్రదీప్‌కుమార్,సైబర్ క్రైం ఎస్ఐ పి.శ్రీనివాసరెడ్డి ఆన్‌లైన్ మోసాలను విద్యార్థులకు విపులంగా వివరించే ప్రయత్నం చేశారు. సైబర్ నేరగాళ్లు బ్యాంకు నుంచి మాట్లాడుతున్నట్లు ఫోన్ చేసి ఓటీపీలు,బ్యాంకు అకౌంటర్,సీవీవీ నెంబర్లు తెలివిగా అడుగుతారని,వీరిపట్ల జాగ్రత్తగా వుండాలని,వీటిని ఎవరికి చెప్పవద్దన్నారు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే 1930 నెంబరుకు లేదా బ్యాంకును సంప్రదించాలని సూచించారు. ఫోన్‌చేసి లాటరీ వచ్చిందని, బహుమతి గెలుచుకున్నారని కొంతమొత్తం ట్యాక్సులు కడితే మీకు డబ్బులు ఇస్తామని జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా వుండాలన్నారు. యువత అందరూ సులభంగా వచ్చే డబ్బుకు ఆశపడితే ఊహించని పరిణామాలతో నష్టపోయి మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులుపడాల్సి వస్తుందన్నారు. అలాగే తెలియని నెంబర్ల ద్వారా వచ్చే కాల్స్ వల్ల ఇతరులతో వీడియోకాల్స్ మాట్లాడడం, వ్యామోహాలకు లోనైతే సైబర్‌నేరగాళ్లు మన జీవితాలను నాశనం చేస్తారని, వీటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కె. సునీత,కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొ అందె ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.విజయలక్ష్మి, అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఎం.హుస్సేనయ్య, జిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ అధికారి కె.సదారావు, జిల్లా నెహ్రూయువకేంద్రం అధికారి ఎ.మహేంద్రరెడ్డి, ప్రముఖ కవి పెరుగు రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలు ఉపేక్షించం

- ◆ జిల్లా వ్యాప్తంగా రిసార్ట్స్,లాడ్జీలు,హెూటల్స్ పోలీసులు విస్తృత తనిఖీలు





**బాపట్ల - నవభూమి :** జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో జిల్లా పరిధిలోని రిసార్ట్స్, లాడ్జీలు, హెూటల్స్, దాబాలపై పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వాహించారు. రికార్డులను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ నేరాలను నియంత్రించడానికి, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయడానికి ముందస్తు చర్యలలో భాగంగా రిసార్ట్స్, లాడ్జీలు, హెూటల్స్, దాబాలు, రెస్టారెంట్‌లను తనిఖీ చేస్తున్నామన్నారు. రికార్డులను పరిశీలించి ఇతర ప్రాంతాల నుండి వచ్చి బస చేస్తున్న వారి సమాచారం తెలుసుకోవడం జరిగిందన్నారు. వారిలో గతంలో నేరాలకు పాల్పడిన వారు ఎవరైన ఉన్నారనే సమాచారాన్ని సేకరించడం జరిగిందన్నారు. హెూటళ్ళు, లాడ్జీలు, రిసార్ట్సులలో బస చెయ్యడానికి వచ్చే వారి గుర్తింపు కార్డులను తనిఖీ చేసి, వారి వివరాలు క్షుణ్ణంగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఎక్కడి నుంచి వస్తున్నారు, ఏ పని మీద వచ్చారు, ఎన్ని రోజులు పాటు బస చేస్తారు వంటి వివరాలను క్షుణ్ణంగా రికార్డులలో పొందు పరచాలన్నారు. ఎవరైనా వివరాలను వెల్లడిరచడానికి నిరాకరిస్తే వెంటనే స్థానికి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వచ్చి పోయే వారు స్పష్టంగా కనిపించే విధంగా నిర్వాహకులు తగిన విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా వ్యవహరిస్తున్నా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడానికి అవకాశం ఉన్న అట్టి వారికి ఆశ్రయం కల్పించరాదన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చోటు చేసుకుంటే వాటి యాజమాన్యంపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యాలపాలను, నేరాలను కట్టడి చేసే ఉద్దేశంతో తరచు సోదాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నేర నియంత్రణలో పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకు ప్రజలు, నిర్వాహకులు సహకరించాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలు జరురుతున్నా, జరిగే అవకాశం ఉన్న వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని, (లేదా) డయల్ 112 కు కాల్ చేసి సమాచారం అందజేయాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని వివరించారు.

# శ్రీ బాలాజీ పీజీ కళాశాల ఎంబీఏ లో ప్రాంగణ నియమకాలు

## 18 మంది ఎంపిక




**అనంతపురం జనవరి 11 నవభూమి** నగరంలోని రుద్రంపేటలో గల శ్రీ బాలాజీ ఎంబీఏ కళాశాలలో నేడు జరిగిన డీమార్ట్, హైదరాబాద్ అనే బహుళ జాతీయ కంపెనీ ఆధ్వర్యంలో ప్రాంగణ నియమాకాలు నిర్వహించబడినవి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సుబ్బారావు మాట్లాడుతూ " డి మార్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ ప్రాంగణ నియమాకాలకు 250 మంది విద్యార్థులు హాజరుకాగా ఆన్లైన్, మౌఖిక, రాత పరీక్షల అనంతరం 18 మంది అభ్యర్థులు ఎంపిక కాబడ్డారని, వారిని హైదరాబాదు కేంద్రంగా సంస్థ లో హెచ్ఆర్ మేనేజర్లు గా నియమిస్తారని వార్షిక వేతనం మూడు లక్షలు ఉంటుందని తెలియజేశారు"ఈ సందర్భంగా ప్రాంగణ నియామకాలకు హాజరైన విద్యార్థులను ఉద్దేశించి కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్ మాట్లాడుతూ "నేటి కాలానుగుణంగా సాంకేతిక పరిజ్ఞానంపెంపొందించుకోవాలని, అన్ని రకాల నైపుణ్యాలు కలిగి ఉన్నప్పుడే సమాజంలో రాణించగలుగుతారని తెలియజేశారు."ఈ కార్యక్రమంలో సంస్థ హెచ్ఆర్ మేనేజర్ శ్రీనివాసన్, ప్రాంగణ నియమక అధికారి బాబా ఫక్రుద్దీన్ ,వహీదా ,విభాగాధిపతి సునీల్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ సూర్య తేజాని మర్యాదపూర్వకంగా కలిసిన డిప్యూటీ మేయర్ తహసీన్



**నెల్లూరు,ఫిబ్రవరి 11,(నవభూమి)::**నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం సూర్య తేజని నూతనంగా డిప్యూటీ మేయర్ గా ఎన్నిక కాబడిన సయ్యద్ తహసీన్ మంగళవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు మర్యాద పూర్వకముగా కలిసి పూలబొక్కెను అందజేశారు.

# టీ20 క్రికెట్ టీ షర్ట్స్ లను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే పొలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

**నెల్లూరు,ఫిబ్రవరి 11,(నవభూమి)** తూర్పుగోదావరిలో ఫిబ్రవరి12,13వ తేదీలలో జరిగే 5వ ఏపీ రాష్ట్ర బధిర (మూగ) పురుషుల టీ20 క్రికెట్ ఛాంపియన్‌షిప్ జోన్- ఎల్ఎల్ క్రికెట్ క్రీడాకారుల టీ షర్ట్ లను నెల్లూరు జిల్లా బధిరుల క్రీడా సమాఖ్య సభ్యులతో కలిసి కోవూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పొలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి క్రికెట్ టీషర్టులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా బధిరుల క్రీడా సమాఖ్య ప్రధాన కార్యదర్శి వి మాధవ రెడ్డి,ఉపాధ్యక్షులు టి. గంగాధర్,ఎన్ తిరుమల రావు,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.




## కుంబలనూరు దగ్గర బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మిస్తున్నా

# పట్టించుకోని ప్రభుత్వం

- ప్రభుత్వం మౌనం వీడి వెంటనే స్పందించాలి,కుడి వైపు కెనాల్ నిర్మించాలి
- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి డిమాండ్






**కౌతాళం, ఫిబ్రవరి11(నవభూమి న్యూస్):**కుంబలనూరు దగ్గర బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు అన్నారు. ఈ మేరకు మంగళవారం వారు రైతులతో కలిసి కుంబలనూరు ప్రాంతాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌతాల%శీ% మండలం ప్రతి సంవత్సరం అతివృష్టి, అనావృష్టి ,కరువు కాటకాలకు గురి అవుతూ మండలంలో వలసలు ,ప్రతి సంవత్సరం పెరిగిపోతున్నాయన్నారు. వలసల నివారణ కొరకు తుంగభద్ర నదిపై వరద కాలువ ,లేదా బ్రిడ్జికం బ్యారేజ్ నిర్మిస్తున్నారని, మన ప్రభుత్వము కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపి ఇరువర్గాల రైతులకు న్యాయం జరిగేటట్లు ప్రయత్నం చేసి రైతులకు సాగునీరు అందించాలన్నారు. రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు రైతు సంఘం బృందం ఈరోజు ఆ ప్రాంతాన్ని సందర్శించి రైతులతో ముఖాముఖిగా మాట్లాడి రైతుల బాధలు తెలుసుకోవడం జరిగింది. తుంగభద్ర నదిపై బ్రిడ్జి నిర్మించడం వల్ల రెండు రాష్ట్రాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. అలాగే మంత్రాలయం నియోజకవర్గంలో ఉన్న మండలాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు .బ్యారేజీ నిర్మిస్తే రెండు రాష్ట్రాల రైతులకు మేలు కలిగే రీతిలో నిర్మించాలని ,అదే రకంగా కర్నూలు జిల్లాలో కింద భాగంలో ఉన్న రైతులకు కూడా ఇబ్బంది కలిగించే రీతిలో ఉండరాదని ఆయన అన్నారు. మేం రైతు సంఘం గా గత 20 సంవత్సరాలుగా తుంగభద్ర నదిపై వరద కాలువ నిర్మిస్తే మంత్రాలయం నియోజకవర్గం ,ఆదోని నియోజకవర్గం ,ఎమ్మిగనూరు, పత్తికొండ, కోడుమూరు ప్రాంతాల వరకు త్రాగునీరు, సాగునీరు అందించవచ్చని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ సుబ్బారాయుడు కి పలు దఫాలుగా ,ప్రభుత్వాలకు విన్నవించినారు. మేము రైతు సంగం గా కూడా దపదపాలుగా కార్యక్రమాలు నిర్వహించడం ,పాదయాత్రలు చేయడం ,ఇరిగేషన్ అధికారులకు ,మంత్రులకు, ముఖ్యమంత్రులకు విన్నవించిన , ఈ ప్రభుత్వాలకు రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు ,నాయకులు మంత్రులు వెంటనే స్పందించి కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో వలసల నివారణ కొరకు సాగునీరు అందించి రైతులను రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ బృందంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే. మల్లయ్య ,మండల కార్యదర్శి బి ఈరన్న ,రైతు సంఘం నాయకులు హనుమంతు, రామాంజనేయులు ,గ్రామ ప్రజలు నాగేష్, మాదేవా, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## 198 మంది చిన్నారులకు

# స్వర్ణామృతప్రాసనం మందు పంపిణీ

**ఆదోని/కౌతాళం, ఫిబ్రవరి11 నవభూమి:** ఆదోని పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయ ఆవరణలో మంగళవారం ఆదోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్(అవోపా) వారిచే 8వ విడత స్వర్ణామృత ప్రాసనం మందును పంపిణీ చేశారు. దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నాగేష్ ఆధ్వర్యంలో చిన్నారులకు మందును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ మాట్లాడుతూ అపురూప రోగనిరోధక స్వర్ణామృత ప్రాసనం మందును 198 మంది చిన్నారులకు అందజేయడం జరిగిందన్నారు. పిల్లలకు ఈ మందు వేయడం ద్వారా రోగ నిరోధక శక్తి పెంచడానికి, మేధాశక్తిని, ఆయుష్షును, చర్మ సౌందర్యాన్ని మానసిక ఎదుగుదలను పెంచడానికి దోహద పడుతుందన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవ చేయడానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని ఆయన తెలిపారు. ఇటీవల నిర్వహించిన మెగా వైద్యశిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. పుట్టిన ప్రాంతమైన ఆదోని ప్రాంత అభివృద్ధికి, పేద ప్రజలకు ఆరోగ్య పరంగా సేవ చేయడానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని ఆయన తెలిపారు. అవోపా సమన్వయంతో ముందుకెళ్తామని చెప్పారు. ఈ సందర్భంగా అవోపా ఆదోని పట్టణాధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా మాట్లాడుతూ దాత కాకుబాళ్ నాగేష్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు మెగా వైద్యశిబిరాలు, చిన్నారులకు స్వర్ణామృత ప్రాసనం మందును పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు. మానవసేవే మాధవ సేవ అని, సాటి మనిషికి తమవంతుగా సాయపడేందుకు అవోపా ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. స్వర్ణామృత మందును వేయడం ద్వారా తమ పిల్లల ఆరోగ్యం మెరుగుపడిందని పిల్లల తల్లిదండ్రులు తెలిపారు. ఈ సందర్భంగా దాత కాకుబాల్ నగేష్, అవోపా సభ్యులకు చిన్నారులు, తల్లిందండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అవోపా ఆదోని పట్టణాధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా, ఆదోని పట్టణ అవోపా కార్యదర్శులు రఘు, ఉపాధ్యక్షులు ప్రతాప్,ఈరన్నశెట్టి, కోశాధికారి యాతగిరి వెంకటేశ్వర్లు, సభ్యులు రత్నయ్య, వెంకటేష్ బాబు, అవోపా మరియు వామ్ మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతశ్రీ,శ్రీదేవి, అనిత, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.








# టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ నరసప్పను సన్మానించిన టిడిపి నాయకులు





**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 11(నవభూమి):**ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందవరం మండలం హాలహార్వి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు జి మణికుమార్,ఎం కిష్టప్ప,ఎం ఆనంద్,ఎం ఎర్రన్న,జి ఏసేపు,జి ప్రభాకర్,జి ఇమ్మానుయేలు,యం జయన్న లు కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ బండా నరసప్ప కు శాలువా కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసినందుకు గాను నన్ను గుర్తించి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ పదవి ఇచ్చారని అన్నారు.నాలాంటి పార్టీ కార్యకర్తలకు పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు గాను ఎంతో మందికి బీవీ కుటుంబం పదవులు ఇచ్చి గౌరవించిందని,అందుకు పార్టీ కోసం బాధ్యతగా పనిచేసి పార్టీ అభివృద్ధికి,పురోగతికి కృషి చేస్తామన్నారు. మరియు నాయకులు,కార్యకర్తలు నన్ను సన్మానించినందుకు చాలా గర్వంగా ఉందన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు మద్దతుగా

## ప్రచారం చేసిన ఏపీ యాదవ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్ యాదవ్

**దెందులూరు ఫిబ్రవరి 11 నవభూమి** ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పెరబత్తుల రాజశేఖర్‌ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ సొంగ రోషన్ కుమార్ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో గ్రాడ్యుయేట్స్ తో సమావేశం ఏర్పాటు చేసి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చింతలపూడి పట్టణంలోని కళాశాలలో ఉపాధ్యాయులు, గ్రాడ్యుట్స్ నీ కలిసి మొదటి ప్రాధాన్యత ఓటుతో పెరబత్తుల రాజశేఖర్ గారినీ గెలిపించాలని ప్రచారం నిర్వహించిన ఏలూరు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పెనుబోయిన మహేష్ యాదవ్. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ పల్లె మున్న, పర్వతనేని సునీల్,సూర్య స్థానిక టిడిపి నాయకులు చింతా విష్ణు, నత్త రవి, మద్ద పండు, దొడ్డిగర్ల ప్రభాకర్, పాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు..





# యువత చెడు వ్యసనాలు వెళ్ళకుండా మంచి మార్గంలో జీవన కొనసాగించాలి





**దెందులూరు ఫిబ్రవరి 11 నవభూమి** ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పై అవగాహన కలిగి నియంత్రణకు కృషి చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి, డిఎల్ఎటిఓ డాక్టర్ ఎం నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు ఏలూరు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఇశ్చిత్ అనే కార్యక్రమము లో బాగంగా ఏలూరు జిల్లా జైల్ లో ఉన్న ప్రిజనర్స్ అందరికీ హెచ్ఐవి/ఎయిడ్స్ టి.బి మరియు సుఖవ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించడమైనది అనంతరం ఉచితంగా హెచ్ఐవి, టీబీ, సిఫిలిస్, హెపిటైటిస్-బి, హెపిటైటిస్-సి పరీక్షలు నిర్వహించడము జరిగినది. ఈ కార్యక్రమములో బాగంగా డీఎల్ఎటిఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ తమ జీవితంలోనికి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ముందుగా జిల్లా జైల్ సూపర్డెంట్, డిఎస్ జె ఓ సి హెచ్ ఆర్ వి స్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన వైద్య బృందం ఖైదీలకు అందిస్తున్న సేవలను వివరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా జిల్లాకు అందించిన మొబైల్ ఐసిటిసి వ్యాన్ సేవలను జైల్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమములో జిల్లా జైల్ సూపరింటెండెంట్ సిహెచ్ ఆర్ వి స్వామి, జిల్లా సూపర్వైజర్ ఏ హరినాథ్ కుమార్, జైలర్ కే శ్రీనివాసరావు, డిప్యూటీ చేయలేదు కిషోర్, జైళ్ళ కో- ఆర్డినేటర్ కొత్తపల్లి వినోద్ కుమార్, మొబైల్ ఐసిటిసి కౌన్సిలర్ కేఆర్ సురేష్ బాబు, ఎల్లి హనుమంత్ ఐసిటిసి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు శ్రేడ్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన

**ఆత్మకూరు ఫిబ్రవరి 11 నవభూమి**యువత చెడు అలవాట్లు అలవర్చు కొని జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ తెలిపారు. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినులు కు శ్రేడ్ సంస్థ నిర్వాహకులు వాగాల శ్రీహరి ఆధ్వర్యంలో ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ విద్యార్థులకు లైంగిక నేరాలు, యువత చెడు మార్గాలలో వెళు తున్న సందర్భాలను గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తో పాటుగా సుమారు 200 మంది విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శబ్ద కాలుష్యం నుంచి ప్రజలను కాపాడండి



**బాపట్ల - నవభూమి :** రాత్రి సమయాలలో శబ్ద కాలుష్య బారి నుంచి పట్టణ ప్రజలను కాపాడాలని బాపట్ల బార్ ఆసోసియేషన్ అధ్యక్షులు విన్నకోట సత్యప్రసాద్ పేర్కొన్నారు.ఫోరంఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు,బార్ అసోసియేషన్ సభ్యులకుతో కలసి మంగళవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడికి అర్జీ అందజేశారు.రాత్రి పది గంటల తర్వాత,ఉదయం 6 గంటల లోపు ఎలాంటి లౌడ్ స్పీకర్లకు అనుమతి మంజూరు చేయకుండా ఉండాలని వారు ఎస్పీకి తెలిపారు.ఈ సమయంలో విపరీతమైన శబ్ద కాలుష్యం వల్ల నిద్రకు దూరమై,ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారన్నారు.ప్రార్థన స్థలాల్లో లౌడ్ స్పీకర్ల వినియోగంపై నిషేధం విధిస్తూ గత నెలలో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ఎస్పీకి గుర్తుచేశారు.లౌడ్ స్పీకర్ల వినియోగం తప్పనిసరి మత ఆచారమేమీ కాదని కోర్టు స్పష్టం చేసినట్లు తెలిపారు.శబ్ద విస్తరణకు ఉపయోగించే ధ్వని పరికరాలపై ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు.జిల్లా లో కూడ ముఖ్యంగా రాత్రి వేళల్లో శబ్ద కాలుష్య నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని వారు విన్నవించారు.ఈ కార్యక్రమంలో ఫోరమ్ సభ్యులు గూడంశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం



**బాపట్ల - నవభూమి :** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఎపీఎస్ఆర్టీసీ కొత్త బస్టాండ్ వద్ద మంగళవారం రక్తదాన శిబిరం ఎర్పాటు చేశామని బాపట్ల డిపో మేనేజర్ బి. శ్రీమన్నారాయణ తెలిపారు. బాపట్ల ఏరియా హాస్పిటల్ డాక్టర్ కోటేశ్వరరావు వైద్య సిబ్బందితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ రక్తదానం వలన ఆపదలో వున్న మరొక ప్రాణాన్ని కాపాడటమే అన్నారు. అయన పిలుపు మేరకు డిపో లోని ఉద్యోగులు అదే స్ఫూర్తితో ముందుకు వచ్చి 20 మందికి పైగా రక్తదానం చేశారన్నారు.రక్తదానం చేసిన ప్రతి ఉద్యోగికి డిపో మేనేజర్ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఏరియా హాస్పిటల్ డాక్టర్ టి.కోటేశ్వరరావు వారి సిబ్బందితో వచ్చి ఈ కార్యక్రమమును నిర్వహించినందుకు బాపట్ల డిపో తరుపున డాక్టర్ కి, సిబ్బందికి ధన్యవాదములు తెలిపారు. రక్తదానము చేసిన వారికి డిపో మేనేజర్ పండ్లు, పండ్ల రసము ఒ ఆర్ ఎస్ పాకెట్ లు పంపిణి చేశారు. ఈ కార్యక్రములో ట్రాఫిక్ ఇంచార్జి పి.నాగేశ్వరరావు, అసోసియేషన్ నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలూరు సాంబ శివారెడ్డిని కలసిన సాకే శైలజా నాథ్

**అనంతపురం ఫిబ్రవరి 11 నవభూమి** అనంతపురం వైఎస్సార్సీపీ నేత ఆలూరు సాంబశివారెడ్డి స్వగృహం నందు మాజీ మంత్రి వైఎస్సార్సీపీ నేత సాకే శైలజనాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు.శైలజనాథ్ గత కొద్దిరోజుల క్రితం వైసీపీలోకి చేరిన సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.వైసిపి పార్టీ పెట్టినప్పటి నుంచి నియోజకవర్గానికి ఆలూరు సాంబశివారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ప్రాతినిథ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే.నియోజకవర్గంలోని రాజకీయాలపై చర్చించారు. కలిసికట్టుగా పని చేద్దామని, పార్టీ అభివృద్ధికి కృషి చేద్దామని ఆయన సాంబశివారెడ్డిని కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.